


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 16 జూన్ 2025

పేజీలు 09


## రూ.50 కోట్ల..

# భూ "మేతకు" సంసిద్ధమా!?

- కాజేతలో మాజీ మంత్రి పల్లె పేరు ప్రస్తావన
- రెవెన్యూ అధికారితో ఆ మీడియా సోదరులు ములాఖత్
- వారి పరం చేసుకునేందుకు మంగళవారం ముహూర్తం..
- రికార్డుల సృష్టి కోసం అనంతలో ఆ తహసిల్దార్ ఇంటి వద్దే ప్రణాళికలకు కసరత్తు
- కలెక్టర్ దృష్టి సారించాలంటున్న స్థానిక ప్రజానీకం
- ఏసీబీ, విజి"లెన్స్" పెడితే వారందరికీ కటకటాలే...
- ఇది ఓడి చెరువులో ప్రభుత్వ భూమి కనుమరుగు కన్నీటి గాథ

**ఉమ్మడి అనంతపురం, మేజర్ న్యూస్:** ఆ భూమి అత్యంత ఖరీదు. ఎంత లేదన్న ఎకరా రూ.15 కోట్లపై మాటే. అంతటి విలువైన ప్రభుత్వ భూమి.. అందులోను నాలుగు వరుసల రహదారికి అనుకొని సమీపంలోనే కస్తూరిభాగాంధీ గురుకుల పాఠశాల. అంతే ఇంకేముంది ఆ కలం వీరులు కన్నేశారు. మార్గం సుగమం చేసుకునేందుకు అక్కడి మండల రెవెన్యూ అధికారితో మూలాఖత్ అయ్యారు. రూ. 50 కోట్ల భూ మేతకు సంసిద్ధమై తమ జోలికి ఎవరూ రాకూడదన్న ఉద్దేశంతో ఇందులోకి ఏకంగా మాజీ మంత్రి పల్లె పేరును తెరపైకి తెచ్చి.. తరచూ ప్రస్తావన చేస్తూ వస్తున్నారు. కాజేసేందుకు ప్రణాళికలో భాగంగానే మంగళవారం( ఈనెల 17) ముహూర్తం ఖరారు చేశారు. అది కూడా ఎక్కడో కాదూ అనంత నగరంలో ఆ మండల రెవెన్యూ అధికారి



ఇంటివద్దే. ఇంత జరుగుతున్న ఆ మండలంలో సగానికి పైగా పాత్రికేయులకు తెలిసిన అక్కడి జిల్లా రెవెన్యూ అధికారికి, ఏసీబీ విజిలెన్స్ అధికారుల జిల్లా కలెక్టర్ కు,

మిగతా 4లో



శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో

## యోగాంధ్ర కార్యక్రమం

- ప్రతి రోజు యోగాని సాధన చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పురాతన క్షేత్రమైన శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయం వద్ద ఆదివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు పాల్గొనగా, వారిచేత యోగా గురువులు యోగాసనాలు వేయించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలోని శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో దాదాపు 500 మంది ప్రజలు, రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, తదితరులతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయం వద్ద చక్కటి వాతావరణంలో యోగా చేయడం జరిగిందని, తర్వాత శ్రీ చింతల వెంకటరమణ స్వామి వారిని దర్శించుకోవడం, ఆలయ ఇతిహాసం గురించి తెలుసుకోవడం చాలా ఆహ్లాదకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రోజు యోగాని సాధన చేయాలని, ఆరోగ్యాన్ని వారు బాగు పెట్టుకోవాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం

మిగతా 2లో

## రూ. 50 లక్షలు అడిగావా రాజా.!

- పుష్పా...పుష్ప "రాజ్" నీయవ్వ తగ్గేదేలే..!
- డ్యామిట్ కథ అడ్డం తిరిగింది..!
- మిగులు భూమిని మింగేసే ప్రయత్నంలో రాజుకు వ్యతిరేక పవనాలు..!

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** కలెక్షన్ రికార్డులతో ఓ మోత మోగించిన పుష్ప మూవీ తరహాలో ఏం చెక్కా పెద్ద స్కెచ్ వేసాడు ఆ అధికారి. కానీ పుష్ప మూడు గంటలసేపు చూసే సినిమా... సక్సెస్ అయితే.... ఈయనకు మాత్రం కథ అడ్డం తిరిగింది. వివరాలకెళితే తహసీల్దార్ కార్యాలయంలో ఓ అధికారి అవినీతి సామ్రాజ్యాన్ని "అడ్డాగా" చేసుకోవాలన్న ఉద్దేశంతో పుష్ప మూవీలో ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్ప (ఎర్రచందనం వాళ్ల )తో సెల్ఫీ దిగనని అన్నందుకు ఆ ముఖ్యమంత్రిని మార్చేస్తాడు. అదే తరహాని ఫాలో అయిన ఆ అధికారి ఇప్పుడు ఆ నోట ఈ నోట నానుతూనేఉన్నాడు. ఈ అధికారి గురించే మండలంలో ఎక్కడ చూసినా చర్చ జరుగుతోంది. మనం ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచిందన్నట్లు... కొందరు రాజకీయ నాయకులతో కలిసి, గ్రూపులు కట్టి తన కింద పనిచేసే సిబ్బందితోపాటు, తన సహచర అధికారులపై, తనపై



అధికారులపై కూడా బదిలీల వ్యవహారంలో ఆ అధికారి రాజు లాగా( అవినీతి )కోటను నిర్మించుకోవాలనుకున్నాడా....? అన్న సందేహంలో ఉద్యోగులు మండల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. రెవెన్యూ శాఖపై అవగాహన ఉన్న వ్యక్తి... కానీ...! ఆ అధికారికి రెవెన్యూ శాఖలో మంచి పట్టు ఉన్నప్పటికీ, ఆయన మంచి పనుల కంటే రహస్య ఒప్పందాలతోనే పనులు చేస్తాడని వ్యవహార శైలి సరిగా లేకపోవడం ఆయన్ను ఇబ్బందుల్లోకి నెట్టేసినట్టు అయింది. ఆ అధికారిపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల ప్రజల సైతం ఆయనపై అసంతృప్తి నెలకొంది.

### డామిట్ కథ అడ్డం తిరిగిందేది ఇక్కడే..

ప్రస్తుతమున్న తహసిల్దారు పుణ్యవతి బదిలీవ్యవహారంలో , కొంతమంది రాజకీయ నాయకులతో చేయిగలిపి పుట్లూరుకు బదిలీ చేయించినప్పటికీ...

మిగతా 2లో

## జేబు నిండనిదే

# ఇంటికెళ్లరటా!?

- నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్లో వసూళ్ల దందా..
- ఫిర్యాదు చేసేందుకు జంకుతున్న బాధితులు..
- వ్యవస్థకే చెడ్డపేరు తెస్తున్న ఆ ఏఎస్ఐ, ఆ హెడ్ కానిస్టేబుల్
- ఎస్పీ బాసూ జర అటు చూడండి..

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రజల మాన ప్రాణాలు కాపాడే గురుతర బాధ్యత ఆ శాఖపై ఉంది. చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకోవాల్సింది కూడా ఆశాఖే. తులసి వనంలాంటి ఆ శాఖలో గంజాయి మొక్కల్లా కొందరు ఖాకీల వ్యవహారం తయారైంది. ఆ కొందరి కారణంగా ప్రస్తుతం మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మిగతా 4లో



# కూడేరులో బిజెపి,వికసిత్ భారత సంకల్ప సభ...
# అవినీతి లేని సామ్రాజ్యం కోసమే..!
## – బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం నందు భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 11 సంవత్సరాల విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఓబిసి ఉపాధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన నాయకులను కార్యకర్తలనుఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో అవినీతి లేని సామ్రాజ్యముగా ప్రజలకు పరిపాలన అందించాలనిపునరుద్ఘటించారు. ఆదివారం కూడేరులోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎమ్మెల్సీ కొనకొండ్ల శివరామరెడ్డి కళ్యాణ మండపం యందు బిజెపి మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసిన వికసిత్ సంకల్ప సభా సమావేశంలో కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమమైనా ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు మనందరం సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడుఇప్పేరు నాగరాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కురుగుంట మనోహర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మలోబులు, నారాయణపురం రామాంజనేయులు, మాజీ మండల అధ్యక్షుడు శివరంపేట ఆంజనేయులు, కొర్రకోడు బి. గోపాల్, కొర్రకోడు రామాంజనేయులు, కడదరకుంట మల్లికార్జున, బిజెపి దళిత మోర్చా నాయకులు ఎం శ్రీనివాసులు, కలగళ్ల గోపాల్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్,సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఉదిరిపికొండ ఎర్రిస్వామి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు...

# వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ వాగేష్



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన వడ్డే హనుమంత రాయప్ప కుమారుడు వివాహ మహోత్సవం కర్ణాటక రాష్ట్రం, చిత్రదుర్గ జిల్లా, చళ్ళకేర తాలూకా హులీకుంటే బోవి కాలనీ గ్రామంలో జరుగు శుభకార్యానికి వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, స్థానిక అమరాపురం సర్పంచ్ వాగేష్ వారి సన్నిహితులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులు ఐశ్వర్య వెడ్స్ మనోహర్ లను ఆశీర్వదించడం జరిగింది. శుభకార్యానికి హాజరైనందుకు వధూవరులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజగోపాల్ రెడ్డి, ఉప్పర చంద్ర, దేవేంద్ర, మెంబర్ రంగనాథ, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని యస్వీ డిగ్రీ,పిజి కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్ పేర్కొన్నారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాలతో అధ్యాపకు లకు యోగాపై శిక్షణ కార్యక్ర మం ఆదివారం నిర్వహించారు. ఎ.శ్రీనాథ్ మాట్లాడుతూ జీవితంలో యోగా భాగం కావాల న్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం, యోగా చేయాల న్నారు. తద్వారా మంచి ఆరోగ్యంతో పాటు ఒత్తిడి తగ్గించుకోవచ్చున్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయాలన్నారు. రోజూ గంట పాటు యోగా చేయడం ద్వారా సంతోషకరమైన జీవితానికి బాటలు వేసుకోవచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ అధ్యాపకులు యం.శ్రీనివాసులు నాయక్ జాతీయ సేవా పథకం అధికారి జి.ఆనంద్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పేయింటర్ మృతి



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వెంగమనాయుడు కాలనీకి చెందిన పేయింటర్ మస్తాన్(50) ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... పట్టణంలోని వెంగమనా యుడు కాలనీకి చెందిన మస్తాన్ గత కొన్నేళ్లుగా పేయింటింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తు న్నారన్నారు. అందులో భాగం గానే ఆదివారం మంజూ థియేటర్ సమీపాన ఓ ఇంటికి పేయింట్ వేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడన్నారు. ఈ ప్ర మాదంలో తీవ్రగాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారన్నారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారిం చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రిలోనే ఉంచారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో యోగాంధ్ర కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కి స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను పూజారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజలు, రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రూ. 50 లక్షలు అడిగావా రాజా.!

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న బదిలీని నిలుపుదల చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడే పనిచేస్తున్న ఓ ఆర్ఐ వ్యవహారం బదిలీ విషయంపై ఆగ మేఘాల పైన రిలీవ్ చేయించాడు అధికారి. ఏకంగా ఆర్ఐ ఆ అధికారితో గొడవపడి మరి రిలీవ్ అయింది. రీ సర్వే డిటి, సీనియర్ అసిస్టెంట్, వీరిని సైతం పక్క మండలాలకు బదిలీ చేయించడంలో ఈయన పాత్ర ఉందని బలంగా విమర్శలు వినిపిస్తున్నాయి.

మిగులు భూమిని మింగాలనుకున్నది ఇక్కడే–

ఆ సార్ ది లక్కీ నెంబర్ 50 అనుకుంటా...పాపం!

బుక్కరాయసముద్రం గ్రామపొలం కి సంబంధించి సర్వే నెంబర్ 50 నందు 19 ఎకరాల 20 సెంట్ల భూమి ఉంది. సంబంధిత రైతు తహసిల్దార్ కార్యాలయానికి వస్తే భూమి ఉండి. అందులో 50 సెంట్లుకు సంబంధించిన రైతు నేనే అని ఆ అధికారి దగ్గరికి వెళ్లి అడగ్గా ఇది బాగా రేటు ఎక్కువ పలుకుతుంది. నీ 50 సెంట్లు పొలానికి సంబంధించి నాకు 50 లక్షలు ఇస్తే నీది ఆన్లైన్ చేయిస్తా. లేదా 10 సెంట్లు భూమి అయినా ఇస్తాను అంటే చేయిస్తా... అంటూ ఆ రైతుకు మొహమాటం లేకుండా చెప్పాడు ఆ అధికారి. ఇందులో




ఉన్న రహస్యం ఏమిటంటే ఆ అధికారి, ఆ పొలం రైతుది ఒకే సామాజిక వర్గం కావడం గమనార్హం. పుష్పా.. పుష్ప రాజ్... నీయవ్వ తగ్గేదేలే దీన్ని చేసి రాజు లాగా పుష్ప సామ్రాజ్యాన్ని నిర్మించుకోవాలనుకున్నాడు. కానీ పాపం కథ అడ్డం తిరిగింది... ఆ అధికారికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ఇదంతా ఓ తరహా అయితే కిందిస్థాయి సిబ్బందిపై, ఫైళ్ల కదలికలపై సమాచారం చేరవేస్తూ "లీకు వీరుడు" గా కూడా పేరు పొందాడు. దీనిపై ఆర్డీవోను వివరణ కోరగా అందుబాటులో కి రాలేదు

# నయనం ప్రధానం

పామిడి, మేజర్ న్యూస్ : మానవునికి నయనం ప్రధానమని, కంటి చూపు లేకపోతే జీవితం అంధకారమేనని ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుప తినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని భావసార క్షత్రియ కల్యాణ మండపంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగు లందరికీ ఉచితంగా వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు. కంటి వైద్య నిపుణులు కృతిక గుప్తా 280 మందిని పరీక్షించి 117 మందిని శస్త్ర చికిత్సకు ఎం పిక చేశారు. వీరందరికీ



ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి తగిన మందులు అందజే యనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు రఘు వీర్, డాక్టర్ మురళికృష్ణ, పీసే జయరాం, పట్రా శ్రీనివాసులు, షేక్షావలి, రోషన్, శేఖర్, సుహాన్, ప్రసాద్, నరేష్ కుమార్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసును ఛేదించిన తలుపుల పోలీసులు
## – సహజీవనం చేసిన ప్రియుడే హంతకుడు – జిల్లా ఎస్పీ వి. రత్న
## – తలుపుల ఎస్సై నరసింహుడిని అభినందించిన జిల్లా ఎస్పీ

**తలుపుల, మేజర్ న్యూస్ :** తన సహజీవనం చేస్తూ మరొకరితో నిత్యం ఫోన్లో మాట్లాడుతోందని అనుమానం పెంచుకున్న ఆ ప్రియుడు ఎలాగైనా ప్రియురాలు సరస్వతిని (36) చంపాలని నిర్ణయించుకొని కడతేర్చాడని, ఈ కేసులో ముద్దాయి సికిందర్ ను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ వి. రత్న తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఎస్పీ వివరించారు. గాండ్లపెంట మండలం సాదలవాండ్లపల్లి గ్రామానికి చెందిన సరస్వతి ,ఆంజనేయులు దంపతులు. సరస్వతి భర్తతో గొడవ, విభేదాల కారణంగా కోర్టు ద్వారా విడాకులకు దరఖాస్తు చేస్తుందన్నారు. ఆపై సరస్వతి తన ఇద్దరు కుమారులను తీసుకొని తలుపుల లోని బలిజపేట లో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోందన్నారు. ఈ క్రమంలో తలుపులకు చెందిన బేల్దారి సికిందర్ తో పరిచయం ఏర్పడి అది కాస్త సహజీవనానికి దారి తీసినట్లు తెలిపారు. సరస్వతి ఇటీవల ఫోన్లో ఇతరులతో గంటల తరబడి మాట్లాడుతోందని అనుమానం పెంచుకు న్న సికిందర్ పలుమార్లు గొడవ పడినట్లు తెలిపారు. సరస్వతి పిల్లలు ఏప్రిల్ 22న కదిరి లో ఫంక్షన్ కోసం వెళ్లారు. ఇదే అదునుగా భావించిన సికిందర్ సరస్వతి తో గొడవపడి నైలాన్ దారంతో గొంతుకు బిగించి హత్య చేసినట్లు తెలిపారు. ఆపై ద్విచక్ర వాహనం లోనే తలుపుల సమీపాన గండి రోడ్డు జమ్మూగడ్డ వంక గడ్డ కింద



పూర్తి వేసినట్లు తెలిపారు. నెల రోజులకు పైగా తల్లి జాడ కనిపించకపోవడంతో మృతిరాలి పెద్ద కుమారుడు తలుపుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు ను తలుపుల ఎస్సై నరసింహుడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీరియస్ గా తీసుకోవడం జరిగింది. కేసులో అనుమానితుడి గా ఉన్న సికిందర్ రాజంపేట వద్ద ఉన్నారన్న సమాచారం రావడంతో అదుపులోకి తీసుకొని విచారించడంతో నేరం అంగీకరించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసిన ఎస్ఐ నరసింహుడిని జిల్లా ఎస్పీ అభినందించారు. ముద్దాయి పై కేసు నమోదు చేసి డిమాండ్ పంపినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, తలుపుల ఎస్సై నరసింహుడు పాల్గొన్నారు.

## ఆర్డిటి సేవలు కొనసాగేలా ప్రభుత్వం చొరవ చూపాలి

### సేవ్ ఆర్డిటి కి ఉరవకొండ ఎంపీపీ సంఘీభావం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద పలు దేశాల నుంచి అందుతున్న సాయాన్ని నిలిపివేయడం సరికాదని, ఎఫ్ సి ఆర్ ఏ ఖాతాను తక్షణమే పునరుద్ధరించి ఆర్డిటి సేవలు కొనసాగేలా కూటమి తన వంతు చొరవ చూపాలని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సేవ్ ఆర్డిటి, సేవ్ అనంతపురం నినాదంతో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రకు ఆదివారం ఎంపీపీ వెలిగొండ నరసింహులు ఆధ్వర్యంలో తమ వంతు సంఘీభావం తెలిపారు. ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ఖాతా సీజ్ చేయడాన్ని నిరసిస్తూ మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన సేవ్ ఆర్ డి టి 12వ రోజు పాదయాత్ర కళ్యాణదుర్గం మండలం కొండాపురం చేరింది. అక్కడ మాజీ ఎంపీ తలారి రంగయ్యను వైకాపా నాయకులు కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ విదేశాల నుంచి వచ్చే నిధులు అడ్డుకోవడంతో జిల్లాలో పేద ప్రజలు, విద్యార్థులకు అందిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు నిలిచిపోయావని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా తరపున ఆర్డిటి ని కాపాడుకోవడం తన వంతు బాధ్యతగా భావించి, అందులో భాగంగా ఎంపీ తలారి రంగయ్య సేవ్ ఆర్డిటి పేరుతో పాదయాత్ర చేపట్టడం హర్షనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సింగాడి తిప్పయ్య, సుంకన్న, వెలిగొండ సర్పంచ్ వీరాంజనేయులు, తిప్పయ్య, సిద్ధప్ప పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కనేకల్ చెన్న మల్లప్ప రూ.1లక్ష 45వేలు, కణేకల్ గంగవరం గౌస్ రూ.32వేలు, బెనకల్ మహేష్ రూ.60 వేలు, బ్రహ్మసముద్రం నాగేంద్ర రూ.72వేలు, బ్రహ్మసముద్రం దూదేకుల జలీబాబి రూ.39వేలు మరియు లక్ష్మి, క్రాసింగ్ వన్నారెడ్డి రూ.75వేలు, కలేకుర్తి నాయ బ్రాహ్మణ ఎం కేశవులు రూ.67వేలు, కలేకుర్తి త్రిశూల్ రెడ్డి రూ.26వేలు గెనిగేరి తుంబిగనూర్. తదితరులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కుల పంపిణీతో బాధితులకు కాస్త ఊరట లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలెప్ప క్లస్టర్ ఇంచార్జ్. ఆనంద్ రాజులు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, రైస్ మిల్ చంద్రశేఖర్ గుప్తా, హనకనహాల్ మల్లికార్జున్, నాగార్జున, మాజీ సర్పంచ్ గెనిగేరి గోపాల్ రెడ్డి, సొల్లాపురం శేషప్ప, రామప్ప, బెనకల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి - ఎంపీడీవో



ఉరవకొండ, మేజర్ న్యూస్ : యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా స్థాయి విభాగం ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలవాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ ఆకాంక్షించారు. యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న యోగ గురు వెంకట్ బృందానికి ఎంపీడీవో రవి ప్రసాద్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నుంచి జూనియర్, యంగర్, సీనియర్ స్థాయి మూడు గ్రూపుల నుంచి 28 మంది విద్యార్థులు యోగేంద్ర రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతులు గెలవాలని ఎంపీడీవో రవి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి శంకర్, యోగా శిక్షకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయ పరికరాలు... దివ్యాంగులకు తోడ్పాటు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : దివ్యాంగులకు, వయోవృద్ధులకు సహాయ పరికరాలు తోడుగా ఉంటే మనోధైర్యంగా ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తారని వికలాంగుల సంక్షేమ శాఖ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులు, వయోవృద్ధుల గుర్తింపు శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తో కలిసి ప్రతినిధులు పర్యవేక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా శిబిరానికి హాజరైన వారికి అవసరమైన పరికరాలు గుర్తించి నమోదు చేసుకున్నారు. సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సహాయ పరికరాల కోసం శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం తరపున ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేస్తామన్నారు. నియోజవర్గం నుంచి దివ్యాంగులు, వృద్ధులు పెద్ద ఎత్తున హాజర య్యారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు వసికేరి మహేష్, రమణ కుమార్, మూనాప్, రాఘవేంద్ర, ఏవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం శూన్యం

### – వెన్నుపోటు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఇన్చార్జ్ ఉషశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప..

మడకశిర, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం శూన్యమని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ తెలిపారు. స్థానిక పట్టణంలోని సోమవారం అమరాపురం సర్కిల్ వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సింది పోయి కూటమి నాయకులు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాది పరిపాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకుల నాయకుల ఆధ్వర్యంలో "ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు, జగన్ అంటే నమ్మకం బాబు అంటే మోసం అనే పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం బుక్ డిజిటల్ కాపీ కోసం ఈ క్యూఆర్ కోడ్ ను నాయకులు స్కాన్ చేసుకోవాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, రాష్ట్ర వక్కలిగా విభాగం అధ్యక్షులు రంగేగౌడ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , జిల్లా ఎస్సీ



సెల్ అధ్యక్షులు జమ్మా నిపల్లి నరసింహమూర్తి, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి, పరిగి మండల కన్వీనర్ నరసింహ మూర్తి, మడకశిర నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షులు కురుబ శేషాద్రి,గుడిబండ మండల జనరల్ సెక్రటరీ అశ్వత్త,పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు నరసింహ, బూత్ కమిటీ ల అధ్యక్షులు మల్లికార్జున, మడకశిర మండల జనరల్ సెక్రటరీ బాలకృష్ణ రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు నాగభూషణ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్ ,అన్ని అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆరాచక పాలన

### – కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడిన వైకాపా సమన్వయకర్త మెట్టు

రాయదుర్గం, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వైఎస్సార్సీపీ నాయకులపై అనవసర కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నారని రాయదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ధ్వజమెత్తారు. పట్టణంలోని తన స్వగృహంలో " జగన్ అంటే నమ్మకం .. చంద్రబాబు అంటే మోసం" అనే పుస్తకాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో కులమతాలు, పార్టీల కతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించిన ఘనత వైఎస్ జగన్ కే దక్కుతుందన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి ప్రతి ఏటా నగదు జమ చేశారన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం మూడో ఏట రూ.రెండువేలు కట్ చేస్తే .. సైకో జగన్ అని విమర్శించిన చంద్రబాబును, ఆయన తనయుడు లోకేష్ ను ఇప్పుడేమనాలని ఆయన ప్రశ్నించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వేపై నోటికొచ్చిన అబద్దాలు చెబితే మీ పచ్చ మీడియా ... వండి వార్చి వార్తలు ప్రచురించిందని ఆరోపించారు. అవే పనులు మీరు చేస్తే పచ్చ మీడియా నోరు మూగబోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను



నిర్వీర్యం చేయడంతో పాటు అభివృద్ధి, సంక్షేమం కుంటుపడిందని ధ్వజమెత్తారు. వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి విధ్వంసం సృష్టిస్తూ సామాన్య ప్రజ భయపడేలా రాక్షస పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, శ్రామికులను వంచించారని మండిపడ్డారు. ఉన్మాద రాజకీయలకు తెరలేపుతూ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ని, ఆ నాయకులను మరియు ప్రశ్నించే వారిని సైతం గొంతునొక్కుతూ అణచివేతకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరాళు శివ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, జిల్లా కోశాధికారి నాగిరెడ్డి, పంచాయితీరాజ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్లు రామాంజినేయులు, రవీంద్రనాథ్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బీసీ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు, నిజాముద్దీన్, బసవరాజు, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ సహారా సొసైటీ సేవలకు లభించిన బెస్ట్ పురస్కారం

తాడిపత్రిమేజర్ న్యూస్: కార్ల్ ల్యాండ్ స్టేయినర్ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రపంచా రక్తదాత దినోత్సవ సందర్భంగా తాడిపత్రిలో ఫ్రెండ్స్ సహారా సొసైటీ సభ్యులు మూడు సంవత్సరాల నుండి చేసినటువంటి సేవ మరియు బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలను గుర్తించి అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డీఓ గుత్తా కేశవ నాయుడు, అసిస్టెంట్ కమిషనర్, సెంట్రల్ జీఎస్టీ విభాగం సుందర రాజు, ఐ.ఆర్.సి.ఎస్ చైర్పర్సన్ కాపు భారతి ల చేతులమీదుగా ఫ్రెండ్స్ సహారా సొసైటీ సభ్యులకు బెస్ట్ పురస్కారాన్ని అందజేశారు. అనంతరం ఫ్రెండ్స్ సహారా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. ఫ్రెండ్స్ సహారా సొసైటీ సంస్థకు రెండవసారి బెస్ట్ పురస్కారం లభించినందుకు ఫ్రెండ్స్ సహారా సొసైటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. అలాగే సేవా కార్యక్రమాలకి సహకరిస్తున్న మిత్రులు మరియు రక్తదాతలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, తాడిపత్రి ఫ్రెండ్స్ సహారా సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జేబు నిండనిదే ఇంటికెళ్లరటా!?

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని కొన్ని పోలీస్ స్టేషన్లలో బాధితులు ఫిర్యాదు చేసేందుకు స్టేషన్ మెట్లు ఎక్కాలంటేనే భయపడి పరిస్థితి నేడు నెలకొందని తెలుస్తోంది. ప్రభుత్వాలు మాత్రం పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణగా ఉంటుందని చెబుతుంటే ఇక్కడ మాత్రం పరిస్థితి మరోలా తయారవుతుంది. ఉదాహరణకు అనంతనగరంలో ఉన్న ఆ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ను తీసుకుంటే.... మచ్చు కు కొన్ని ఉదాహరణలు శ్రీ రామ్ ఫైనాన్స్ లో బండి విషయంలో సమస్య వస్తే అటు ఫైనాన్స్ వారి వద్ద నుండి బండి యజమాని వద్ద నుండి అటువైపు ఇటువైపు నుండి చరో రూ. 5వేలు సమర్పించుకున్నారని తెలిసింది. అదేవిధంగా ఓ రెండు రోజుల క్రితం భార్యాభర్తల పంచాయతీలో వారి సమస్యను సాకుగా చూపి, మూడు వేలు ,వసూలు చేసిన పరిస్థితి. నిన్నటి దినం నారాయణపురం నుంచి వచ్చిన తల్లి కొడుకు సమస్య, తల్లి చిన్న కొడుకు కు వాటా ఇవ్వలేదనే విషయంపై వచ్చిన సమస్య లో వారి వద్ద నుంచి ముక్కుపిండి కొంత మొత్తం వసూలు చేశారనీ సమాచారం.

### ఇది ఏంటని ఎవరైనా బాధితులు అడిగితే

స్టేషన్ ఫార్మాలిటీస్ ఉంటాయని మీకు న్యాయం జరగాలంటే డబ్బులు ఖచ్చితంగా ఇవ్వాలని, అప్పుడే మీ సమస్య స్టేషన్ ఉన్నతాధికారులకు మేమే దగ్గరుండి వివరిస్తానని చెబుతూనే వారి వద్ద నుండి రూ, వేలల్లో సదరు హెడ్ కానిస్టేబుల్ వసుళ్ల పర్వం సాగించడం, దానికి ఆ ఏఎస్ఐ వంత పడడం అక్కడ పరిపాటిగా మారిందని తెలిసింది.

### మందుబాబులు దేహశుద్ధి చేసినా మార్పురాదే

ఈ హెడ్ కానిస్టేబుల్ రాప్తాడు పరిధిలో పనిచేస్తూ ఉండగా మద్యం సేవిస్తున్న వారి వద్దకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేయగా,సదరు హెడ్ కానిస్టేబుల్ కు మందుబాబులు దేహశుద్ధి కూడా చేశారు అన్న విషయం అప్పటి డిఎస్పి వరకు వెళ్లి పనిష్మెంట్ పై బదిలీ అయినా అదేదో తేనె పుట్టలో పడ్డట్టుగా ప్రస్తుతం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లోకీ రాజకీయ పలుకుబడితో చేరుకొని స్టేషన్ నే శాసించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. ఈ హెడ్ కానిస్టేబుల్ గేటు బయటే ఉంటూ లోపలికి ఎంటర్ అయ్యే ప్రతి కంప్లైంట్ ను అడిగి ఏ సమస్యపై వచ్చారని తాను దగ్గర ఉండి సమస్యను పరిష్కారం చేసి ముక్కు పిండి వసూలు చేస్తూ ఖాకీ,దుస్తుల మర్యాదను అవహేళన చేస్తున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ హెడ్ కానిస్టేబుల్ గురించి, నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్లో అందరికీ తెలిసినప్పటికీ ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొందని తెలిసింది. కొత్తగా వచ్చిన సిఐ ఇలాంటి వాటిపై దృష్టి సారించి సామాన్యులకు న్యాయం జరిగేలా చూస్తారని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లో ప్రజలు కోరుకుంటున్నారు. ఈ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ కు చంద్రబాబు కొట్టాల, స్టాలిన్ నగర్, మాయావతి కాలనీ ,ఎస్ ,ఆర్ ,నగర్, వికలాంగుల కాలనీ,,ల నుంచి వచ్చే సమస్యలపై, ప్రతిరోజు ఎంతో మంది వస్తూ ఉంటారు వీరిని బెదిరించి సమస్య ఉన్నా లేకపోయినా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఈ హెడ్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకునేలా జిల్లా ఉన్నత అధికారులు చొరవ చూపాలని ఆ కాలనీలలోని పలువురు బాధిత ప్రజలు కోరుతున్నారు.

# నాణ్యత పనులకు నగరపాలకలో తిలోదకాలు

## అవినీతి ఆరోపణల్లో అసిస్టెంట్ ఇంజనీర్.!

### - సొంత సామాజిక వర్గ కాంట్రాక్టర్లతో చేతులు కలిపి చేదు పనులు

### - ఆ పనులు అన్నింటిపై విజి"లెన్స్" పెడితే పోస్టు ఊస్టింగే..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థలోని ఓ అసిస్టెంట్ ఇంజనీర్ పై తీవ్ర అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయన ద్వారా జరిగే ప్రతి పనిలోను నాణ్యతకు తిలోదకాలు వదిలి పైసలకే పెద్ద పీట వేస్తున్నారని తెలుస్తుంది. అది కూడా సొంత సామాజిక వర్గానికి చెందిన ఓ ఇద్దరు కాంట్రాక్టర్లతో ముందుగానే మాట్లాడుకుంటూ ఎలాంటి ఆ అభివృద్ధి పని పర్యవేక్షణ చేయకుండా తప్పుడు లెక్కలు రాస్తూ 50:50 అన్నట్లుగా బిల్లులు చేసుకుంటున్నారని తెలిసింది. గతంలో పనిచేసిన ఆ నియోజకవర్గంలోనూ మరి ముఖ్యంగా ఈయన చేసిన పనులపై తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్నాయి. టెండర్ మేరకు పిలిచిన పనులలో జరగాల్సినంత పని జరగకుండానే అరకొర క్వాలిటీ కంట్రోల్ వారితో కొలతలు వేయిస్తూ మొత్తం మోసానికి పాల్పడుతున్నారని తెలిసింది. గతంలో ఓ దినపత్రిక ఇదే విషయంపై సదరు ఏఈ పేరు ప్రస్తావన చేయకుండానే ఆయన చేసిన మోసాలను బహిర్గతం చేసింది.






నాసిరకం పరికరాలకు జేఎన్టీయూ క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ తీసుకురావడం, సింగిల్ టెండర్ ఆమోదం, చెత్త వాహనాల టెండర్ లో గోల్మాల్, పారిశుద్ధ్య సామాగ్రి కొనుగోలు గోల్మాల్, మరి ముఖ్యంగా నాశిరకం పుస్ కార్ట్ ను సదరు కాంట్రాక్టర్ తో ప్రోత్సహింపు, టెండర్ ఎం బుక్ లేకుండానే బిల్లుల చెల్లింపు ఇలా ఒక్కటేంటి ప్రతిదీ ఈ అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా సదరు కాంట్రాక్టర్ చేపట్టి పనులలో చాలావరకు గోల్మాల్ జరిగిందని తెలిసింది. ఆ అసిస్టెంట్ ఇంజనీర్ కు సంబంధించిన మొత్తం పనులపై విజి"లెన్స్ శాఖ నిశిత పరిశీలన చేస్తే మరెన్నో విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కార్యాలయ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

## అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత

హిందూపురం మేజర్ న్యూస్: - స్థానిక పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రహమాతపూర్ సర్కిల్, ముదిరెడ్డపల్లి సమీపంలో షేక్ అంజాద్, రాజగోపాల్, లక్ష్మన్న అనే ముగ్గురు వ్యక్తుల మీద మూడు కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి కర్ణాటక రాష్ట్ర మద్యం టేట్రా 154 హయవార్డ్స్ విస్కీ ప్యాకెట్ లు, (15లీటర్లు) ని స్వాధీనపరచుకొని, రిమాండ్ కు పంపడమైనది. అనధికారిక మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోబడు నని సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలియజేశారు .ఈ కార్యక్రమం నందు ఎస్ఐలు పృథ్వి, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ,వెంకటేష్, రమణ,సతీష్, కానిస్టేబుల్స్ అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, ర సుధాకర్ రెడ్డి, విశాలాక్షి పాల్గొనడమైనది.

# రూ.50 కోట్ల.. భో "మేతకు" సంసిద్ధమా!?

మొదటి పేజీ తరువాయి

కళ్ళు కప్పి రూ.కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని భో " మేతకు సంసిద్ధం కావడమే ప్రస్తుతం అక్కడ చర్చనీయాంశంగా మారింది.

### ఆ వివరాలను ఒక్కసారి పరిశీలిస్తే..

శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు కస్తూర్భాగాంధీ గురుకుల పాఠశాల సమీపంలో కొత్తగా వేస్తున్న నాలుగు వరుసల రహదారికి ఆనుకొని ఉన్న రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తిపై కన్నేశారు. ఎలాగైనా ఆ భూమిని కొట్టేయాలని ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. కొందరు విలేకరులు..మరో ఇద్దరు ప్రముఖ వ్యక్తులు. ల్యాండ్ మాఫియా అవతారం ఎత్తి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేరును అడ్డంగా వాడుకుంటూ ఆ ఆస్తిని కొట్టేయాలని కుట్రపన్నారు. అయితే వాటాల్లో తేడాలు రావడంతో వారిలో వారికే మనస్పర్థలు తలెత్తడంతో ఈ విషయం బాహ్య ప్రపంచానికి తెలిసింది. విషయం తెలిసి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతులు దులుపుకున్నట్లుగా వ్యవహరించి తన పేరు ఎలా వాడుకుంటారని తీవ్ర స్థాయిలో ఒక్కసారి మాత్రమే ఆగ్రహం వ్యక్తం చేసి.. ప్రస్తుతం మౌనంగా ఉన్నారని తెలిసింది. అయితే ఆ విలువైన భూమి విషయంలో పల్లె మౌనం వారికి మరింత కలిసి వచ్చి పద్మ వ్యూహం రచించుకుని లక్ష్య సాధన కోసం ఏకంగా ఈ కలం వీరుల మాఫియా.. రెవెన్యూ అధికారికి డబ్బు ఎరచూపి రూ.కోట్ల విలువైన భూమిని కొట్టేయాలని పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### ఆ భూమీ వివరాలు ఇలా..

శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలం ముక్కండ్లవారి కొత్తపల్లి గ్రామ సమీపంలో సుమారు 4 ఎకరాల విలువైన భూమి ఉంది. ఇది కదిరి-హిందూపురం నాలుగు వరుసల రహదారికి అనుకుని కస్తూర్భాగాంధీ స్కూల్ సమీపంలో ఉంది. అక్కడ సెంటు స్థలం రూ.15 లక్షలపైనే పలుకుతోంది. ఆ లెక్కన 4 ఎకరాల భూమి విలువ సుమారు రూ.50 కోట్లు. పలుకుతోంది. ఇప్పుడు ఈ భూమిపై కొందరు విలేకరులు, మరో ఇద్దరు ప్రముఖుల కన్నుపడింది. ఎలాగైనా ఆ భూమిని కొట్టేయాలని భావించి గుట్టుచప్పుడు కాకుండా తమవంతు ప్రయత్నాలు ముమ్మరం చేయడం ప్రస్తుతం దుమారం రేపుతోంది.

### మాజీ మంత్రి పల్లె మౌనం వెనుక..!

ఓబుళదేవరచెరువు మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంది. ఇదే నేపథ్యంలో కొందరు ల్యాండ్ మాఫియాగా అవతారం ఎత్తారు. పుట్టపర్తి



నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తమకు చాలా సన్నిహితమని గొప్పలు చెప్పుకొని రెవెన్యూ అధికారిని తమవైపు తిప్పుకోగలిగారు. అందుకు ఆ మాజీ మంత్రి దగ్గర పని చేసే ఓ పీఏను కూడా కలుపుకొని.. విలువైన భూమిని తమ పేరుతో పట్టాలు తయారు చేసి ఇవ్వాలని అక్కడి రెవెన్యూ అధికారిపై ఒత్తిడి తెచ్చారనీ తెలిసింది. అందుకు ప్రతిఫలంగా ఆ రెవెన్యూ అధికారికి డబ్బుల ఆశ చూపారనీ. డబ్బుకు లొంగిపోయిన సదరు అధికారి పట్టాల తయారీకి సిద్ధమయ్యాడనీ తెలుస్తోంది. అయితే మాఫియాలో మనస్పర్థలు తలెత్తి ఈ విషయం బయటకు రావడంతో స్థానికంగా ఉన్న వారందరితో పాటు ఆ మండలంలో సగానికి పైగా మీడియా సోదరులకు అందరికీ తెలిసిపోయిందనీ తెలిసింది. పనిలో పనిగా ఒక రిపోర్టర్ మాజీ మంత్రికి ఫోన్ చేసి అసలు విషయం చెప్పడంతో ఆయన తొలిత అవాక్కయ్యారని, వెంటనే రెవెన్యూ అధికారికి కాల్ చేసి ఆయన అగ్గిమీద గుగ్గిలమయ్యారనే చర్చ మొదట నడిచింది. అయితే ఒక్కసారి మాత్రమే అప్పటికప్పుడు ఆగ్రహించిన మాజీ మంత్రి పల్లె యథా ప్రకారం సదాశివం అన్నట్లుగా మౌనంతో ఆ కబ్జా కోరులకు వంత పాడారా అన్నట్లుగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### మంగళవారం ముహూర్తం..

మాజీ మంత్రి పల్లె తనకు సంబంధం లేదని చెప్పినట్లుగా చెప్పి వాయిస్ రికార్డ్ తీసుకున్నారని తెలియడంతో ఏమీ పాలు పోనీ ఆ కలం వీరులు వ్యూహం బెడిసి కొట్టినట్లుగా భావించి నేరుగా రెవెన్యూ అధికారిని తాయిలాలతో తమ పరం చేసుకోవాలని ప్రణాళికలు రచించారని.. అందులో భాగంగానే భారీగా డబ్బు ఆశ చూపి, ఎలాగైనా ఆ భూమి తమకు రాసివ్వాలని పట్టుబట్టినట్లు సమాచారం. అందుకు తలూపిన ఆ అధికారి.. అనంతపురంలోని తన నివాసానికి డబ్బుతో మంగళవారం రావాల్సిందిగా సూచించినట్లు తెలుస్తోంది. ఈ భో కాజేత 'కలం' వీరులు ప్రస్తుతానికి చెరో రూ.లక్ష చొప్పున వేసుకొని రెవెన్యూ అధికారికి అడ్వాన్సుగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత పట్టాలు తమ చేతికి అందాక.. చెప్పిన విధంగానే మిగిలిన డబ్బు ఇవ్వాలని తీర్మానించుకున్నట్లు సమాచారం.

### నిఘా సంస్థల కళ్లకు ముసుగు!

ఓబుళదేవరచెరువు మండలంలో రూ.కోట్ల భూమిని ల్యాండ్ మాఫియా కొల్లగొట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు అందరినీ విస్తుపోయేలా చేస్తున్నా.. జిల్లా యంత్రాంగం, అందులోనూ ఏసీబీ, విజిలెన్స్ నిఘా సంస్థలు ఏం చేస్తున్నాయన్న ప్రశ్నలు తేలెత్తుతున్నాయి. అక్రమాలను ఏమాత్రం సహించరనే పేరున్న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారో అంతుబట్టడం లేదంటున్నారు ఆ ప్రాంత ప్రజలు. అసలు ఆయనకు ఈ విషయం తెలుసా, తెలిసి ఉంటే స్పందించే వారు కదా అన్న చర్చ కూడా ఆ ప్రాంతంలో ప్రస్తుతం నడుస్తుంది. మరి రూ. కోట్లు విలువైన ప్రభుత్వ భూమి భో "మేతకు సంసిద్ధమైన ఉదంతంపై ఎవరు ఏ విధంగా స్పందిస్తారో గాని మేజర్ న్యూస్ మాత్రం ఎవరు స్పందించకపోతే మరో కథనానికి సంసిద్ధమవుతుందని తెలియజేస్తున్నాము.

# బదిలీలలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులను కీలక పోస్టుల్లో నియమించాలి

### - ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎం రవిశంకర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న ఉద్యోగుల బదిలీలలో... ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులను కీలక పోస్టులో నియమించాలని ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హెూం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1993 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ బి ఆరోరా ఇచ్చిన ఆదేశాల ప్రకారం అన్ని రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్యమంత్రులతో కేంద్ర ప్రభుత్వం జరిపిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయం మేరకు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు అన్ని శాఖల్లో కీలక పోస్టుల్లో నియమించాలని కోరారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమంపై చిత్తశుద్ధిని చూపిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

## నేడు ఎంపీ బీకే పార్థసారథి రాక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి నేడు (సోమవారం) మండల పర్యటనకు వస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పిట్టా ఓబుల్ రెడ్డి తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జరిపిటి అంజనప్ప తో కలిసి టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పిట్ట ఓబుల్ రెడ్డిలు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు, వడ్డెర ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న జ్ఞాపకార్థం మండల కేంద్రంలో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా కళ్యాణ మండపం ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలిస్తున్నారు. ఎంపీ బి.కె పార్థసారథి తో పాటు, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వస్తున్నారన్నారు. కావున వడ్డెర సోదరులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ పర్యటనను విజయవంతం చేయాలని వారు కోరారు. దాదిరెడ్డిపల్లి సమీపంలోని అక్కదేవతల ఆలయం వద్ద పూజారి వెంకటేష్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు కల్పించామన్నారు.

## వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డికి , శ్రీ దండు మారమ్మ దేవి జాతర మహెూత్సవంనకు ఆహ్వానం..



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:హిందూపురం పట్టణ పరిధిలోని 27వ వార్డు అంబేద్కర్ నగర్ (కట్ట క్రింద) లో మంగళవారం జరగనున్న "శ్రీ దండు మారెమ్మ దేవి" జాతర మహెూత్సవానికి వైసిపి ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ని ఆహ్వానించిన స్థానిక వార్డువైసీపీ ఇన్చార్జిలు యన్.నరసింహులు, నవీన్, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, బాపూజీ నగర్ శ్రీరాములు, పృథ్వి, శ్రీను, చంద్ర, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా జాతీయ చైర్మన్గా మదన్ కుమార్

అనంతపురం, మేజర్ న్యూస్ : న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్లో లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా జాతీయ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశం జరిగింది. సమావేశంలో, గురూజీ టి.వి. మదన్ కుమార్ జీ లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా జాతీయ ఛైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరియు మా రాజలక్ష్మి మందా జాతీయ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. దీనితో పాటు, జాతీయ మరియు అంతర్జాతీయ అన్ని రాష్ట్రాల అధ్యక్ష పదవికి మహిళలను మాత్రమే నియమించాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు జై ప్రకాష్, జాతీయ కార్యదర్శి కమల్ చిబ్, జాయింట్ సెక్రటరీ సౌమ్యజిత్ పానీ, జాతీయ కార్యదర్శి రామచంద్రారెడ్డి, జాతీయ కార్యదర్శి రజనీష్ బన్సల్, జాతీయ కార్యదర్శి కల్నల్ శైలేంద్ర సింగ్, జాతీయ కార్యవర్గ సభ్యుడు పి. లోగు మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు జె.టి. నాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, నాగాలాండ్, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, గోవా, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, జమ్మూ, కాశ్మీర్, అస్సాం, పంజాబ్, మణిపూర్, మేఘాలయ, లక్షద్వీప్, అండమాన్ , నికోబార్). ఈ కార్యక్రమంలో లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా ప్రెసిడెంట్ మంద రాజ్యలక్ష్మి లీగల్ రైట్స్ చైర్మన్ మదన్ కుమార్ అనంతపూర్ జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రెటరీ దేవరకొండ కౌసల్య ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.




# వైసీపీ సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సైన్యం - మాజీ మంత్రి శైలజనాథ్

### - జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

### - కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండి..

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి గ్రామంలోని వైస్సార్సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. శింగనమల ఇంచార్జ్ డాక్టర్ సాకే శైలజానాథ్ అధ్యక్షతన నియోజకవర్గ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు, మండల కన్వీనర్లు పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశానికి వచ్చిన సోషల్ మీడియా కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.శైలజానాథ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సైన్యం అని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీమంత్రి డాక్టర్ శైలజనాథ్ వైసీపీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు.. రాష్ట్రం అభివృద్ధి, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. కూటమి ప్రభుత్వ అసత్య ప్రచారాలను వెంటనే ఖండించి, సత్యాలను ప్రజలకు చేరవేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అరాచకాన్ని ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాన్ని, అవినీతిని, ప్రజలకు అందని వాగ్దానాలను ప్రచారంలో హైలైట్ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమీ ప్రభుత్వం ఏడాది పాలనలో శాంతి-భద్రతలు క్షీణించాయి. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయి. ప్రభుత్వం, పోలీసులు కేసుల దర్యాప్తు చేయడం లో విఫలమయ్యారు.. వైస్సార్సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి అరాచకాన్ని పెంచుతున్నారు. ఈ పరిస్థితులు రాష్ట్రంలో అరాచక పాలనకు దారితీస్తున్నాయి. ప్రజలు భద్రత, న్యాయం కోసం ఆశలు కోల్పోతున్నారన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి తప్పుడు ప్రచారాన్ని సాక్ష్యాలతో ఖండించాలి. గత మరియు ప్రస్తుత పాలనల మధ్య తేడాను ప్రజలకు వివరించండి. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన



సంక్షేమ పథకాల ప్రయోజనాలను, ప్రజలకు అందిన మంచి ఫలితాలను హైలైట్ చేయాలన్నారు.

### సోషల్ మీడియా కార్యకర్తల పాత్ర కీలకం

ప్రతి కార్యకర్త తన వాట్సాప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విటర్ వంటి ప్లాట్ఫారమ్లలో క్రియాశీలకంగా ఉండాలి. ప్రతి ఒక్కరూ ఇంఫ్లూయెన్సర్గా మారాలి, తన ఫ్రెండ్స్, కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు సరైన సమాచారం అందించాలి. 2029లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి పట్టుదల ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్తు తన పాత్రను దృఢంగా నిర్వహించాలని, నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారు.

### మీరు ముందుకు వెళ్లండి, మీ వెంట నేను ఉంటాను

మీరు ముందుకు వెళ్లండి, మీ వెంట నేను ఉంటా. 2029లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలు పార్టీకి కీలక బలం. వారి కృషి, పార్టీ గుర్తింపు ఇస్తుంది. ఏ పరిస్థితిలోనైనా సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. 2029లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్సార్సీపీ సోషల్ మీడియా ఇంఛార్జ్, మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాండ్లపెంట మాజీ ఎంపీపీపై కేసు నమోదు

### - వైసీపీ నాయకులపై కక్ష సాధింపులు ఆపాలి.. వైసీపీ నాయకులు

కదిరి రూరల్, మేజర్న్యూస్ : కదిరి నియోజకవర్గ పరిధిలోని గాండ్లపెంట వైసీపీ మండల మాజీ ఎంపీపీ, గొడ్డువెలగల ఎంపీటీసీ సభ్యుడు జగన్మోహన్పై ఆదివారం కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదు రోజుల క్రితం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గొడ్డువెలగల పంచాయతీలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందని, ఎమ్మెల్యే ఆవిష్కరించిన శిలాఫలకాలను ఎంపీటీసీ సభ్యుడు జగన్మోహన్, మరికొంత మంది శిలాఫలకాలను పగుల కొట్టారని తెదేపా నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెదేపా నాయకులు ఫిర్యాదు మేరకు ఆదివారం తెల్లవారుజామున 5గంటల సమయంలో కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, పోలీసులు వెళ్లి ఎంపీటీసీ సభ్యుడు జగన్మోహన్ను అదుపులోకి తీసుకొని, కదిరి పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చారు. ఈ



విషయం తెలుసుకొన్న వైసీపీ వైసీపీ హిందూపురం ఇన్చార్జ్ రమేష్రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్రెడ్డి, కదిరి పట్టణ అధ్యక్షుడు షేక్ బాబ్జాన్తో పాటు పెద్ద ఎత్తున, నాయకులు, కార్యకర్తలు రూరల్ పోలీస్ స్టేషన్కు చేరుకొన్నారు. తమ ఎంపీటీసీ సభ్యుడు జగన్మోహన్ను ఎందుకు అరెస్ట్ చేశారని రూరల్ సీఐ నాగేంద్రను ప్రశ్నించారు. తెదేపా నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి తమ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని పోలీసులపై ఆరోపించారు. గాండ్లపెంట మండలంలో బీసీ నాయకులు రాజకీయంగా ఎదుగుతున్నారని, ఇది ఓర్చుకోలేక తమ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. అనంతరం వైసీపీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ అరెస్టులు చేస్తున్నారని తెలిపారు. అయితే ఎల్లాకాలం తెదేపా నాయకుల ఆదిపత్యం చెల్లదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని విమర్శలు చేస్తే ఇలా అరెస్టులు చేస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం చేస్తున్నా అన్యాయాలు, అవినీతిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తమ పార్టీ అధికారంలో వస్తే మీ భవిష్యత్తు ఎలా ఉంటుందో ఊహించుకోవడానికే కష్టమని హెచ్చరించారు.

## కాశీకి వెళితే ఇళ్లు కొల్లగొట్టారు..! అడ్వకేట్ ఇంట్లో చోరీ

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయం పక్కన నివాసంఉంటున్న అడ్వకేట్ శ్రీనివాసరావు తల్లి అస్థికలను కాశీలోని గంగలో కలిపేందుకు వెళగా ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసుల వివరాల మేరకు... శ్రీనివాసరావు అడ్వకేట్గా జీవనం కొనసాగుతున్నారు. ఇటీవల శ్రీనివాస రావు తల్లి మృతి చెందడంతో ఆమె అస్థికలను గంగలో కలిపేందుకు కాశీకి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని గ్రహించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపుల తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంటికి వచ్చేసరికి గేటు, ఇంటి తలుపు తాళాలు పగులగొట్టి ఉండడంతో చోరీ



జరిగినట్లు గ్రహించి పోలీసులకు సమాచారం అందిం చారు. బీరువాలోని రూ.90వేలు నగదుతో పాటు 12 తులాల బంగారు ఆభర ణాలు చోరీకి గురైనట్లు బాధితుడు వాపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రక్క దారిన వెళ్తున్న లగ్జరీ బస్సులు.. ప్రయాణికుల గగ్గోలు..

ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ : రాత్రి సమయంలో ప్రతిరోజు అనంతపురం నుండి తిరుపతి, చెన్నై వెళ్లే వివిధ డిపోలకు చెందిన ఆర్టీసీ లగ్జరీ బస్సులు ముదిగుబ్బ పట్టణం లోకి రాకుండా స్థానిక బైపాస్ రహదారి లో వెళ్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అనంతపురం నుంచి నిత్యం చెన్నై, తిరుపతి వెళ్లే లగ్జరీ బస్సులు గతంలో ముదిగుబ్బ పట్టణంలో ప్రవేశించి దూర ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేసేవి. ముదిగుబ్బ కు రావాలనుకున్న ప్రయాణికులు అనంతపురం నుంచి రాత్రి ఏ సమయంలోనైనా ముదిగుబ్బ కు రావడానికి చెన్నై తిరుపతి బస్సులను ఆశ్రయించేవారు. అనంతపురం నుండి కదిరి వైపు బస్సులు నడుపుతున్న కదిరి ఆర్టీసీ డిపో వారు. 8 గంటల వరకు బస్సులను అందుబాటులో ఉంచేవారు. సాధారణ ఎక్స్ప్రెస్ బస్సులు ఎనిమిది గంటల తర్వాత లేకపోవడం తో ధర ఎక్కువైనా ప్రయాణికులు సూపర్ లగ్జరీ బస్సుల లో ముదిగుబ్బ కు రావడం జరిగేది. గత కొంత కాలంగా రాత్రి 9 గంటలకు అనంతరం ఈ రహదారిలో వచ్చే వివిధ డిపోలకు చెందిన లగ్జరీ బస్సు సిబ్బంది బైపాస్ ద్వారా వెళ్తామని ముదిగుబ్బ లోకి వెళ్ళమంటూ ప్రయాణికులను అనంతపురం బస్టాండ్ లోని ఆపివేయడం జరుగుతోందని తద్వారా వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రయాణికులు తెలిపారు. ఏదేని ఆర్టీసీ బస్సు స్టాపింగులు ఏర్పాటుచేసిన, రూటు మార్చిన, ఏ డాబాల వద్ద ఆపాలన్నా ఉన్నతాధికారుల అనుమతి ఆదేశాలు జారీ చేయడం జరుగుతోంది. కాగా నిత్యం ముదిగుబ్బ మీదుగా వెళ్లి లగ్జరీ బస్సులను ముదిగుబ్బ లోకి వెళ్లకుండా బైపాస్ ద్వారా వెళ్లాలన్న అనుమతి ఆదేశాలను ఉన్నతాధికారులు ప్రకటించ కనే సిబ్బంది తమ స్వయ నిర్ణయాలతో పట్టణంలోకి రాకుండా బైపాస్ ద్వారా వెళుతు న్నారని ప్రజలు ఆరో పించారు. రాత్రివేళ ప్రయాణించి ప్రయాణికుల అగచాట్లను గుర్తించి, వారి సౌకర్యార్థం ముదిగుబ్బలో స్టాఫింగ్ ఉన్న ప్రతిల లగ్జరీ బస్సును ముదిగుబ్బ మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు శాంతి ఆనంద విద్యార్థులు



ముదిగుబ్బ,మేజర్ న్యూస్ : విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి యోగా పోటీల కు స్థానిక శాంతి ఆనంద పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ రాజశేఖర్ తెలిపారు. విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన శాంతి ఆనంద పాఠశాల విద్యార్థులు బొగ్గు తేజస్విని, మేఘన, ధాత్రి, రుచిత, సోహెల్, మహీధర్, కార్తికేయ లను పాఠశాల లో ఎంఈఓ వేమ నారాయణ, యోగా శిక్షకురాలు బొగ్గు ప్రభావతి ఘనంగా సత్కరించారు. ఆదివారం పోటీల నిమిత్తం విజయవాడ కు బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో శాంతి ఆనంద పాఠశాలకు, ముదిగుబ్బ కు గుర్తింపు తేవాలని ఈ సందర్భంగా ఎంఈఓ వేమ నారాయణ కోరారు.

## పేరూరులో ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన..



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం మార్క్ హాస్పిటల్ అనంతపురం వారి సమక్షంలో పేరూరు సచివాలయం నందు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని రామ్మూర్తి నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా కీర్తిశేషులు పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఈ శిబిరంలో గుండెకు సంబంధించి పరీక్షలు 179 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది. ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు నిర్వహించినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల పేదలు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటారని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, సేవా కార్యకర్త డాక్టర్ రామ్మోహన్ చౌదరి,సీనియర్ నాయకులు , పేరూరు పంచాయితీ యూత్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## వికసిత భారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### –వికసిత భారత్ కరపత్రాలను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు



ధర్మవరం మేజర్ న్యూస్:ప్రదాని నరేంద్రమోడి వికసిత భారత్‌లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు పిలుపునిచ్చారు. నిచ్చారు. ఎన్డీఏ కార్యాలయంలో ఆదివారం మంత్రిసత్యకుమార్యాదవ్ పిలుపు మేరకు కేంద్ర నరేంద్రమోడీ ప్రభుత్వంచేసి 11సంవత్సరాలు అయిన సందర్భంగా చేపడుతున్న వికసిత భారతదేశపు అమృతకాలం సేవాస పరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల కార్యక్రమంలో భాగంగా వికసితభారత్ 2047 ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు చైతన్యవంతుడైన భారత పౌరుడిగా 2047 నాటికి వికసిత భారత్ కోసం పాటుపడాలన్నారు. అవినీతి రహిత వివక్ష లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మహిళల గౌరవ మర్యాదలు పెంచుతూ వారి సాధికారానికి కృషి చేయాలన్నారు. నరేంద్ర మోడీ చేపడుతున్న పరిపాలన స్ఫూర్తిగా సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, నాయకులు పోతుకుంట రాజు, నబి రసూల్, వడ్డే శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, సోమ్లా నాయక్, అనిల్, శారదమ్మ, నాగభూషణ, మల్లికార్జున పాల్గొన్నారు.

# ముగిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు

### – చత్రప్రభ అలంకారంలో శ్రీ ఎర్రితాత – ఉట్ల పరుషను తిలకించిన వేలాది మంది భక్తులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో శాంతి దామంలో వెలిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు నేటితో ముగిసాయి. స్వస్థి శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం జ్యేష్ఠ బహుళ విదియ మొదలు చవితి వరకు మూడు రోజులుపాటు అవధూత శ్రీ ఎర్రితాత 89వ ఆరాధన ఉత్సవాలు కనుల పండుగగా నిర్వహించారు. శనివారం రాత్రి 11 గంటలకు స్వామివారి రథోత్సవాన్ని పురవీధులు గుండా విఘ్నేశ్వరుని దేవాలయం నుండి ఎర్రితాత దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమంలో భాగంగా జ్యేష్ఠ బహుళ చవితి ఆదివారం ఉదయం శ్రీ ఎర్రి తాత మూలవిరాట్ కు అభిషేకాలు, అర్చనలు అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం 5 గంటలకు శ్రీ ఎర్రితాత స్వామివారకి పూలతో ప్రత్యేకంగా అలంకరించి "చత్ర ప్రభ అలంకారము" లో భక్తులకు దర్శనం ఇచ్చారు, స్వామివారిని బెలుగుప్ప గ్రామం భక్తులే కాక మండల పరిధిలోని ఇతర గ్రామాల భక్తులు, కర్ణాటక రాష్ట్రంనుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్వామి ఆలయం ప్రాణాంగంలో వేలాదిమంది భక్తులతో కిటికీటలాడింది. దేవాలయం ముందర ఏర్పాటు చేసిన రకరకాల దుకాణాలలో వచ్చిన భక్తులు కొనుగోలుతో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు ఉట్ల పరుష నిర్వహించారు. అందులో భాగంగా స్తంభానికి బుదర అంటించడంతో స్తంభంపైనున్న స్వామి వారి ప్రసాదాన్ని దక్కించడం కోసం బుదర పూసిన స్తంభాన్ని యువకులు కలిసికట్టుగా ఒకరు పై ఒకరు ఎక్కుకుంటూ కిందికి పడుతూ చివరకు స్వామివారి ప్రసాదాన్ని అందుకోవడంతో ఉట్ల పరుష ముగిసింది. ఈ ఉత్సవాల్లో ఉట్ల పరుష ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు తిలకించారు. రాత్రి 8 గంటలకు శ్రీ మంజునాథ, శ్రీ ఆగులూరేశ్వర, శ్రీ ఆంజనేయ, శ్రీ మారెమ్మ దేవతా భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఎర్రితాత కోలాట బృందంచే కోలాట కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో 1988-89 పదవ తరగతి పూర్వ విద్యార్థులచే ఉదయం నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ బందోబస్తు నిర్వహించారు.

# ప్రమాద బీమాను కార్పెంటర్లు సద్వినియోగం చేసుకోవాలి

### – సిఐ బోయ శేఖర్



గోరంట్ల, మేజర్ న్యూస్ : చేతి వృత్తుల వారు కార్పెంటర్లు, కార్మికులు ప్రతి ఒక్కరు ప్రమాద బీమాను నిబంధన మేరకు సద్వినియోగం చేసుకోవాలని సీఐ బోయ శేఖర్ తెలిపారు. గోరంట్ల పట్టణంలోని మైనార్టీ షాది మహల్ నందు కార్పెంటర్ల నూతన యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోరంట్ల సిఐ బోయ శేఖర్ పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకొని కార్పెంటర్ వృత్తి తో పాటు తమ పిల్లలను కూడా బాగా చదివించాలని కోరారు. విద్యతోనే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని పిల్లలను చదివిస్తే రేపటి భావి పౌరులుగా దేశానికి సేవ చేసే వారవుతారన్నారు. కార్పెంటర్లు పెద్దపెద్ద భవనాల్లో పనులు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రమాదాల సంభవిస్తే ఉపయోగపడే కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులను పొంది వాటిని ఉపయోగించుకోవాలన్నారు. చేతి వృత్తి కార్పెంటర్ పనిచేసేవారు ఎలాంటి చెడు అలవాట్ల గురి కాకుండా తమ పిల్లలను బాగా చదివించి తమ కుటుంబా లనుపోషించుకోవాలని సూచించారు.

### గోరంట్ల కార్పెంటర్స్ నూతన యూనియన్ ఏర్పాటు

గోరంట్ల కార్పెంటర్ నూతన యూనియన్ ను షాది మహాల్ నందు జరిగిన ప్రత్యేక సమావేశంలో ఏక గ్రీవంగా ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులు గా జి అశ్వర్థ రెడ్డి, గౌరవ ఉపాధ్యక్షులుగా షేక్ అజ్మతుల్లా, కార్పెంటర్స్ మండల ప్రెసిడెంట్ గా పి. రియాజ్, వైస్ ప్రెసిడెంట్ గా టీ నాగరాజు, జనరల్ సెక్రెటరీ గా పి ఫారుక్, జాయింట్ సెక్రెటరీ గా ఎస్ డి ముజమిల్, ట్రెజరర్ గా అక్బర్, జాయింట్ ట్రెజరర్ గా ఎస్ ఎన్ ఉబెదుల్లా, ఈసీ (కౌన్సిలర్లు) సభ్యులుగా ఇబ్రహీం, సతీష్, నబి రసూల్, కిష్ట, ఏసిఎఫ్ బాబా జాన్, ముబారక్, అమీర్ ఖాన్ తదితరుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్పెంటర్ల యూనియన్ ఆధ్వర్యంలో మండలంలోని కార్పెంటర్ల సమస్యలను కూటమి ప్రభుత్వం మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు పెన్షన్లు రాని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు లేబర్ కార్డులు పొందేందుకు కార్మిక శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఇప్పించడం జరుగుతుందన్నారు. కార్పెంటర్లకు ఏమైనా సమస్యలు ఉంటే నూతన యూనియన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని వారు కోరారు.

## సేవ్ ఆర్డిటీ పాదయాత్రకు సంఘీభావం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త, మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య ఆధ్వర్యంలో 12 రోజులుగా సేవ్ ఆర్డిటీ, సేవ్ అనంతపురం నినాదంతో చేపట్టిన పాదయాత్ర ఆదివారం కళ్యాణదుర్గం మండలం కొండాపురం గ్రామానికి చేరుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి అధ్యక్షులు ఎన్ రఘువీరారెడ్డి తో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బ్యాళ్ల శివప్రసాద్ సేవ్ ఆర్ డి టి పాదయాత్రలో పాల్గొన్నారు. అక్కడ మాజీ ఎంపీ తలారి రంగయ్యను కలిసి బ్యాళ్ల ప్రసాద్ ఆయనకు సంఘీభావం తెలిపారు. జిల్లాలో ఆర్డిటి సేవలు కొనసాగాలంటే ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ఖాతాకు పునరుద్ధరించాలని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వా నేతలు కేంద్రాన్ని ఒప్పించి విదేశాల నుంచి ఆర్డిటి సేవా సంస్థకు నిధులు వచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## గురుపౌర్ణమికి ఏకైక ఆరాధ్యుడు శ్రీ కృష్ణుడే



గోరంట్ల, మేజర్ న్యూస్ : గురు పౌర్ణమికి ఆరాధ్య దైవం శ్రీకృష్ణ భగవానుడే అని త్రైత్ర సిదాంతం ప్రభోధ కమిటీ తెలిపింది. జూలై 10వ తేదీన రాబోవు గురు పౌర్ణమి పండుగను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఉంట్లవారిపల్లి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని గౌనివారిపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాల ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా పూజిస్తారో ఆ గొప్పతనం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం – ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఉంట్లవారి పల్లి కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఆదినారాయణ రంగప్ప, రాజు, గణేష్ యాదవ్, ఈశ్వరమ్మ, మంజులమ్మ, మానస, సోము, వికాస్, దీపిక, హరిణి, లేఖన, దీక్షిత లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి – టీడీపీ కన్వీనర్ రాజశేఖర్ బాబు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సీనియర్ టిడిపి నాయకులు బార్ బషీర్ నివాసంలో ఆదివారం కన్వీనర్ రాజశేఖర్ బాబు పాత్రి కేయులు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు టిడిపి నాయకుల పట్ల వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని, మండలంలో అభివృద్ధి చేయాల్సిన విషయంలో సహకరించి మండల అభివృద్ధికి సహకరించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు గత ప్రభుత్వం కంటే సంతోషంగా ఉన్నారని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన ఘనత మా ప్రభుత్వానిదని, మండలంలో ఇప్పటికే కోట్ల రూపాయలు సీసీ రోడ్లు నిర్మించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు పదుతున్నాయన్నారు. అభివృద్ధికి అవసరమైన సలహాలు ఇవ్వాలి కానీ, వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మాజీ జెడ్పిటిసి అబ్దుల్ మాట్లాడుతూ వైకాపా నాయకులు అభివృద్ధి కి సహకరించి చేస్తున్న మేలు ను గుర్తించాలన్నారు. మాజీ ఎంపీపీ మాబుబాబుసాబ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని, ఉచిత గ్యాస్ విధానంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. మాజీ జెడ్పిటిసి భర్త నాగ భూషణ్ నాయుడు



మాట్లాడుతూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కదిరి నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, వైకాపా నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. సీనియర్ నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే 70 శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. తల్లికి వందనం పథకాన్ని అమలు పరిచి విద్యార్థులు తల్లిదండ్రులు ఎనలేని ఆనందాన్ని చూసారని కూటమి ప్రభుత్వం పై ప్రజలు సంతృప్తికరం గా ఉన్నారన్నారు. కార్యక్రమంలో తనకల్లు మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, నాయకులు రమణారెడ్డి, దేవేంద్ర, కిరణ్ నాయుడు, రమేష్ నాయుడు, లక్ష్మీపతి నాయుడు, దేవలం వేణు, ఆదెప్ప, పులి రామచంద్ర, గిలేట్ రమణ, ఆనంద్, కరుణాకర్ నాయుడు, అంజి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణం

లేపాక్షి, మేజర్ న్యూస్:లేపాక్షి పాతూరులో తిరుమల దేవరప్ప దేవాలయం నందు ఆదివారం ఘనంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవం గా జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారులను ప్రత్యేకంగా అలంక రించి సంప్రదాయ బద్ధంగా కల్యాణోత్స వంను నిర్వహించారు. అనంతరం అభిషే కార్చనలు, తీర్థప్రసాద వినియోగాలు, మహామంగళారతి తదితర కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంకు వచ్చిన భక్తులకు. పురప్ర జలకు అన్నదానం చేసారు. ఈ సంద ర్భంగా బెంగళూరు కళాకారులచే నిర్వహించిన నృత్య ప్రదర్శన (భరత నాట్యం) ఆహుతు లను ఎంతగానో ఆకట్టుకుంది. యోగాసనంలో భాగంగా సూర్య నమస్కార ప్రక్రియను కొనసాగించారు. అనంతరం భూమాత ఫౌండేషన్ ద్వారా ఆలయం వద్ద వివిధ రకాల పూల మొక్క లను నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, కొటిపి వేణు. నాగరాజు, అంజినప్ప, సురేష్ కుమార్, భక్తులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పరిగి మేజర్ న్యూస్:ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న దోస్తులు వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో. అలా కలిసి జ్ఞాపకాలు నెమరేసుకున్న వారే ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010-2011 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.

## నీట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు



అగళి మేజర్ న్యూస్:అగళి మండలంలో ఇరిగేపల్లి గ్రామానికి చెందిన కామరాజు కుమారుడు పవన్ కుమార్ తొలి ప్రయత్నంలోనే నీట్ యూజీలో శనివారం వెలువడిన ఫలితాల్లో జాతీయస్థాయిలో 1,20,000 ర్యాంకుతో 450 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా అగళి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఈడిగ మంజునాథ్ కూతురు హర్షిత కు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 1,33, 379 ర్యాంకుతో 443 మార్కులు సాధించినట్లు తెలిపారు. పవన్ కుమార్ ఇంటర్మీడియట్ విద్యను గోసలైట్స్ కాలేజీ విజయవాడ నందు,హర్షిత ఇంటర్మీడియట్ విద్యను శ్రీ చైతన్య కాలేజ్ విజయవాడలో విద్యను అభ్యసించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. మా పిల్లలకు ఎంబీబీఎస్ లో సీటు రావాలని డాక్టర్ గా చూడాలన్నదే తమ ఆశ అని తల్లిదండ్రులు దేవుళ్లను ప్రార్థిస్తున్నారు.

## ఆగని దొంగతనాలు

పరిగి మేజర్ న్యూస్: ఏటీఎం మిషన్లో కార్డు పెట్టి మనీ విత్డ్రా చేసుకున్నంత ఈజీగా మండలంలో తాళాలు వేసిన ఇంటిలో అందిన కాడికి దోచుకొని వెళ్ళిపోతున్నారు. బాధితులు రామచంద్ర తెలిపిన వివరాల మేరకు కోడిగేనహల్లి పంచాయతీ అగ్రిగోల్డ్ లేఔట్ లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పవిత్ర రామచంద్ర ఇంట్లో దొంగలు శనివారం చోరీకి పాల్పడ్డారు ట్రాన్స్ఫర్ లో భాగంగా శనివారం ఉదయం ఇంటికి తాళం వేసి వెళ్లడంతో అదే రాత్రి దొంగలు ఇంటిలో ప్రవేశించి తాళాలు పగలగొట్టి నాలుగు తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు తెలిపారు అనంతరం పరిగి స్టేషన్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిగి కోడిగేనహల్లి పంచాయతీలలో వరుస దొంగతనాలు చోటు చేసుకోవడంతో ప్రజలు వణుకుతున్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన వడ్డే హనుమంత రాయప్ప కుమారుడు వివాహ మహోత్సవం కర్ణాటక రాష్ట్రం, చిత్రదుర్గ జిల్లా, చళ్ళకేర తాలూకా హులీకుంటే బోవి కాలనీ గ్రామంలో జరుగు శుభకార్యానికి మాజీ మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి వారి సన్నిహితులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులు ఐశ్వర్య వెడ్స్ మనోహర్ లను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గురుమూర్తి, కో కన్వీనర్ విశ్వనాథ్, గొల్ల మారనపల్లి శివన్న, మాలింగప్ప, మదీనా సాబు, సిఐటియు నాయకుడు మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతోడులో ఉచిత వైద్య శిబిరం



తనకల్లు, మేజర్ న్యూస్ :తిరుపతికి చెందిన వేదత్రయి న్యూరో సైకియాట్రీ హాస్పిటల్ వైద్యులు ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని ఈతోడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నరాల, మానసిక పరమైన సమస్యలు ల గల వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమా రాణి, అంజనప్ప, వందేమాతరం టీం సభ్యులు వెంకటరమణ, డాక్టర్ చలపతి, విశ్వనాథ్, సుంకర మురళి, సుంకర గంగాధర, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## బండి మల్లికార్జునను పరామర్శించిన కురుబ సంఘం నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వేర్వేరు రెండు సంఘటనలలో తండ్రి, కుమారుడి ని కోల్పోయి దిగ్భ్రాంతిలో ఉన్నకురుబ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి మల్లికార్జున కుటుంబాన్ని ఆదివారం కురుబ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బండి మల్లికార్జున కుమారుడు రూపేం ద్ర గత నెల 13వ తేదీన మిద్దె పై నుండి పడి మృతిచందగా, ఆయన తండ్రి గంగులప్ప రోడ్డు ప్రమాదానికి గురై మే 16న మృతి చెందడం జరిగింది. నెల సమయంలో తండ్రి, కుమారుడిని కోల్పోయి దిగ్భ్రాంతిలో ఉన్న మల్లికార్జున ను ఆంధ్రప్రదేశ్ కురవ యువజన సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పాలెం కాటమయ్య, రాష్ట్ర ఈసీ మెంబర్ సోమశేఖర్, సత్యసాయి జిల్లా కురుబ యువజన సంఘం అధ్యక్షులు అనిల్, సుదర్శన్, గోపి, సుబ్బరాయుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతీగా అందజేత..



పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ సీనియర్ నాయకులు బంగారు చంద్ర ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ వాలిబాల్ టోర్నమెంట్ లో 8 జట్లు పాల్గొనగా ఆదివారం పరిగి , శ్రీరంగారాజుల పల్లి జట్లు ఫైనల్ లో తలపడగా శ్రీ రంగారాజుల పల్లి జట్టు విజేత నిలిచింది విన్నర్ జట్టుకు 5000, రన్నర్ జట్టుకు 3000 రూపాయల నగదును బంగారు చంద్ర అందించారు.

## పోలీసులతో పాత్రికేయుల క్రికెట్ మ్యాచ్

### క్రీడలతోనే మానసిక ఉల్లాసం : డి.ఎస్.పి మహేష్



హిందూపురం మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎస్డిజిఎస్ క్రీడా మైదానంలో ఆదివారం పోలీసులు, పాత్రికేయుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ ఆటను పోలీసులు, పాత్రికేయులు ఆహ్లాదకర వాతావరణంలో ఆడారు . ఆద్యంతం మ్యాచ్ ఉత్కంఠ భరితంగా కొనసాగింది డి.ఎస్.పి మహేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ లను ఆడడం వల్ల ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని మనసు ఆహ్లాదంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు క్రీడా ప్రాంగణాలకు వెళ్లి ఆటలను ఆడడం ద్వారా శారీరక శ్రమ ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు, పోలీసులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ ప్లే చేయని తల్లికి వందనం జాబితా

అగళి మేజర్ న్యూస్:అగళి గ్రామ సచివాలయంలో అర్హులు, అనర్హుల విద్యార్థులు తల్లిదండ్రుల పేర్లతో కూడిన తల్లికి వందనం జాబితాను ఆదివారమైన ప్రకటించలేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొందరు తల్లిదండ్రులు విద్యార్థులు అష్ట కష్టాలు పడి ఆధార్ లింక్ తో బయోమెట్రిక్ వేసి అక్కడక్కడ నెట్ సెంటర్లలో చెక్ చేయించుకుంటున్నారు.. అకౌంట్లో డబ్బులు పడినవారు డ్రా చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చాలామందికి తమ అకౌంట్లో డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకోవడానికి ఇబ్బందులు పడుతూ ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు. అగళి మండల వ్యాప్తంగా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలు అర్హులు సుమారు 3423 మందికి తల్లికి వందనం నగదు 13 వేల రూపాయలు జమ చేసినట్లు సమాచారం. వీరిలో సుమారు 74 మంది విద్యార్థులకు ఆధార్ కార్డు సమస్యలు, బ్యాంక్ అకౌంట్ నంబర్ మిస్సింగ్ సమస్యలు పేర్లు తప్పులు ఉన్నాయని వీటిని రెక్టిఫై చేసి అప్ డేట్ చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# వైసిపి పోరాటం వల్లే తల్లికి వందనం సొమ్ము జమ

**– కూటమి ఏడాది పాలనలో వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**–జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం' పుస్తకావిష్కరణలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏడాది గడిచినా... అమలు చేయని కూటమి ప్రభుత్వం... వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయాలని చేస్తున్న పోరాటాలకు ఒత్తిడికి తలొగ్గి.... ఏడాది తర్వాత తల్లికి వందనం సొమ్మును ప్రజల ఖాతాలోకి జమ చేస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన 'జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు మేనిఫెస్టోను పక్కాగా అమలు చేశామని, మధ్య వర్తులు, అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా ఐదేళ్లలో ఏకంగా రూ. 2.81 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చా మన్నారు. చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైతే ప్రజలను మోసం చేశారో.. ఇప్పుడు కూడా మోసం చేస్తున్నారన్నారు. సమస్యల ను ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారని, కేవలం సూపర్ సిక్స్ పథకాల కోసం ఏటా రూ. 81 వేల కోట్లు వెచ్చించాలని, ఏడాదిగా ఒక్క సూపర్ సిక్స్ హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏడాదిలో రూ. 81 వేల కోట్లు బాకీ పడిందన్నారు. వైసిపి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షంగానే ఉంటామని అనంత పేర్కొన్నారు.

ఏడాదిగా ప్రజల పక్షాన నిలుస్తూ వచ్చామని, మా పోరాటం కారణంగానే ఏడాది తర్వాత తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని, కూటమి ప్రభుత్వం 67 లక్షల మందికి అని చెబుతున్నా వాస్తవానికి 37 లక్షల 70 వేల మందికే ఇచ్చారని విమర్శించారు. వైఎస్ జగన్ హయాంలో అమ్మ ఒడి నిధుల నుంచి రూ. 2 వేలు పాఠశాలల అభివృద్ధి కోసం ఇస్తే జే ట్యాక్స్ అంటూ ప్రచారం చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం చేస్తోంది ఏంటి? రూ. 13 వేలు మాత్రమే అందిస్తున్నారు. ఎన్నికల్లో రూ. 15 వేలని చెప్పి ఇప్పుడు రూ. 2 వేలు తగ్గించారని, ఈ రూ. 2వేలు డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళ్తున్నాయని, ఈ డబ్బులు నారా వారి టాక్సా అని ప్రశ్నించారు. రైతులకు అన్నదాత సుఖీభవ ఇస్తామని ఇప్పటి వరకు అందించలేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వలేదు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ. 1500 ఇస్తామని ఊసే ఎత్తడం లేదన్నారు. ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం అని చెప్పినా రేపో, మాపో అంటూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. నమ్మకానికి ప్రతిరూపం వైఎస్ జగన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అయితే మోసానికి ప్రతిరూపం చంద్రబాబు, కూటమి పార్టీలు అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోపిడీ పాలన సాగిస్తున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ మద్యం, ఇసుక, మట్టి దోపిడీ సాగుతుందన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో అయితే ఏకంగా మద్యం షాపుల్లోకి, బార్లలోకి వెళ్లి దౌర్జన్యం చేస్తున్నారమీ, ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా మద్యాన్ని విక్రయిస్తున్నారని విమర్శించారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలో చిరువ్యాపారులు తోపుడుబండ్లు పెట్టుకుంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రూ. 10 రుసుం వసూలు చేసే చోట ఇప్పుడు రూ. 20 వసూలు చేస్తున్నారు. గతంలో రూ. 20 రుసుం తీసుకునేచోట ఇప్పుడు రూ. 40 వసూలు చేస్తూ పేదలను పిప్పిచేస్తున్నారన్నారు. వైసిపి అధికారంలో ఉండగా మాకు చేతనైనంత వరకు అనంతపురం నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కేవలం విమర్శలకే పరిమితం అవుతున్నారు. కూటమి పార్టీల మోసాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలని వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మాహ లక్ష్మి శ్రీనివాస్, బీసీ రమేష్ గౌడ్, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నుపూస రవీంద్రారెడ్డితో పాటు వైసిపి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

# పలువురు అధికారుల బదిలీలు

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల తహశీల్దార్ కార్యాలయంలో పలువురు అధికారులు బదిలీలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శింగనమల తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య కనేకల్లు మండలంనకు బదిలీ కాగా పుట్లూరు తహశీల్దార్ గా పనిచేస్తున్న శేషా రెడ్డి శింగనమల తహశీల్దార్ గా బదిలీ అయ్యారు. శింగనమలలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ ప్రకాశ్ రావు నార్పల కు బదిలీ కాగా కూడేరు మండలంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ శింగనమలకు బదిలీ అయ్యారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ పునీత్ బాబు అనంతపురం రూరల్ కు బదిలీ కాగా బుక్కరాయసముద్రం నందు పని చేస్తున్న రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ నారాయణస్వామి శింగనమల మండలంనకు బదిలీపై రానున్నారు. శింగనమల సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి అనంతపురం స్పెషల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా బదిలీ కాగా ఆత్మకూరు నుండి నాగభూషణం శింగనమల కు సీనియర్ అసిస్టెంట్ గా బదిలీ అయ్యారు. శింగనమల రెవెన్యూ ఇనెస్పెక్టర్ నవీన్ కుమార్ గుంతకల్లు కు బదిలీ కాగా బుక్కరాయసముద్రం నుండి బసి రున్నిషా శింగనమల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా బదిలీ అయ్యారు. శింగనమల ఏఎస్ ఓ నాగలక్ష్మి బుక్కరాయసముద్రంకు బదిలీ కాగా గుంతకల్లు నుండి ఏఎస్ ఓ సుభాషిణి శింగనమలకు రానున్నారు. తాడిపత్రి నుండి నారాయణరెడ్డి సర్వేయర్ కు చైన్ మెన్ గా శింగనమలకు బదిలీ కాగా, అనంతపురం నుండి సాదిక్ బెగ్ ఆఫీస్ సబార్డినెట్ గా శింగనమలకు ఉన్నతాధికారులు బదిలీ చేసినట్లు తెలుస్తోంది.






## మాగంటి గోపీనాథ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:సినీ నిర్మాత, హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ శాసభసభ్యుడు మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గోపీనాథ్ గత వారంలో అనారోగ్యానికి గురై మరణించిన నేపథ్యంలో హైదరాబాద్ లోని ఆయన నివాసానికి ఎమ్మెల్యే సునీత ఆదివారం వెళ్లారు. ఈ సందర్భంగా గోపీనాథ్ చిత్రపటానికి ఎమ్మెల్యే పరిటాల సునీత నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తొలిసారి తెలుగుదేశం పార్టీ నుంచే ఆయన ఎమ్మెల్యేగా గెలిచారని ఈ సందర్భంగా సునీత అన్నారు. సినీ నిర్మాతగా ఆయన పేరు గడించారని.. స్వతహాగా ఎంతో మంచి వ్యక్తిగా, అందరితో సన్నిహితంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేకించి మా కుటుంబంతో మాగంటికి ఎంతో అనుబంధం ఉందన్నారు. తమ కుటుంబంలో జరిగిన శుభాకార్యాలకు హాజరయ్యారని సునీత అన్నారు. ఎప్పుడు కనిపించినా ఎంతో ఆప్యాయంగా పలుకరించే వారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.



## పేదలకు అండగా నిలిచే నాయకుడు చంద్రబాబు

**– సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ**

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆర్థిక కారణాలతో ఆరోగ్యపరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. పట్టణంలోని తన స్వగృహంలో ఆదివారం ఆయన నియోజకవర్గంలోని 46 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన రూ. 24 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవటానికి తానున్నానంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. 2014–19 మధ్య వందలాది మందికి దాదాపు రూ. 1 కోటి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అయితే వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎంఆర్ఎఫ్ ఊసే లేదన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తే వారి జీవితకాలం గుర్తు పెట్టుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, బలరామిరెడ్డి, లాలెప్ప, రాష్ట్ర ఆర్యవైశ్య పద్మశాలి డైరెక్టర్లు నాగళ్ల రాజు, పొరాళు పురుషోత్తం, మాజీ కౌన్సిలర్ టంకశాల హనుమంతు, క్లస్టర్ ఇంచార్జి మోహన్ రెడ్డి, కేశవరెడ్డి తో పాటు బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకం అమలు చారిత్రాత్మకం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద రూ.15 వేలు జమ చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు .. నేడు విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం సొమ్ము జమ చేయడం చారిత్రాత్మకమని టిడిపి రాచాన పల్లి యడపల్లి మంజు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తల్లికి వందనం డబ్బులు పడడంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని, విద్యార్థులు తల్లిదండ్రులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బాబుకు పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గం లో కూడా విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ మంత్రి రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని మంజు తెలిపారు. మిగిలిన హామీలను కూడా కూటమి ప్రభుత్వం త్వరలోనే నెరవేరుస్తుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పొరుగు సేవ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌కు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ :దేశంలోనే ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పర్యావరణాలను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలను బాగుపరచుకోవడం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడితే కానీ పచ్చదనం పరిశుభ్రత దేశంలో మెరుగుపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో అనేక పరిశుభ్రత కార్యక్రమాల పై మరుగుదొడ్ల నిర్మాణం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా శానిటేషన్ పనిచే వస్తున్నటువంటి ఉద్యోగస్తులు, క్లాప్ మిత్రాలు, మరి ముఖ్యంగా మండలానికి ఒకరి చొప్పున మండల రిసోర్స్ కోఆర్డినేటర్ లను ఏర్పాటు చేయడం జరిగింది. వీరిని ప్రభు త్వ పొరుగు సేవలు కింద అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ గా గుర్తించి 18,500లు జీతాన్ని నిర్ణయించారు. ప్రస్తుతం అన్ని కటింగులు పోను 11 వేల రూపాయలు మాత్రమే వస్తున్నాయి. ఇవి కూడా నెలనెలా జీతం చెల్లించకపోతే ఆరు నెలలకు ఒకసారి చెల్లింపులు జరగడం వలన వీరి కుటుంబాలు అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం, రూ.25,000 కంటే తక్కువ జీతం పొందే ఉద్యోగులందరికీ అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని కూటమి ప్రకటించిన విషయం మాకు సంతోషాన్ని కలిగించింది. అయితే, ప్రస్తుతానికి కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు "తల్లికి వందనం" పథకం వర్తించక పోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అంతేకాకుండా కరెంట్ బిల్లు నుండి ప్రతి ఒక్కటి ప్రభుత్వ పథకాలు రాయితీ లేకుండా ఎటువంటి సబ్సిడీలు పొందకుండా వీరు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇలాంటి ఉద్యోగులు తక్కువ జీతాలతో ప్రభుత్వ శాఖలలో నిబద్ధతతో సేవలందిస్తూ, తమ కుటుంబాలను పోషించడానికి అనేక ఆర్థిక ఆరోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిలో "తల్లికి వందనం" పథకం ద్వారా లభించే ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు ఎంతో మద్దతు గా మారుతుంది. ఇది చిరుద్యోగ కుటుంబాలకు కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచే ఓ మానవీయ చర్యగా నిలుస్తుందని. ప్రభుత్వ రాయితీలు వీరికి అందేలా చర్యలు చేపట్టాలని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు తక్షణమే "తల్లికి వందనం" పథకాన్ని వర్తింప చేయాల్సిందిగా శ్రీ సత్య సాయి జిల్లా మండల రిసోర్స్ కోఆర్డినేటర్స్ యూనియన్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూని యన్ నాయకులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని గూడ్స్ షెడ్ కొట్టాల చెందిన నరేష్ ద్విచక్ర వాహనంలో చెన్నేకొత్తపల్లి మండలం మేడా పురం గ్రామానికి వెళ్లి వస్తూ, పాల వ్యాన్ను డీ కొని తీవ్రంగా గాయపడ్డాడు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరేశ్ ఆదివారం మేడాపురం వెళ్లి పనులు ముగించుకుని తిరిగి ధర్మవరం వస్తుండగా గాంధీనగర్ చౌడేశ్వరిదేవి ఆలయం వద్దకు రాగానే రోడ్డుపక్కన ఆగి ఉన్న పాలవ్యాన్ను నరేశ్ డీకొట్టాడు. ఈ ప్రమాదంలో నరేష్ కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు నరేష్‌ను ప్రభుత్వాస్పత్రికి అక్కడ ప్రథమ చికిత్సలు వైద్యులు అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణి



శింగనమల,మేజర్ న్యూస్ : తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 45వ పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకులు,అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణి చేసారు.ఈ సందర్బంగా తెలుగునాడు స్టూడెంట్ పెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్ మాట్లాడుతూ దండు శ్రీనివాసులు గతంలో శింగనమల మండల వ్యాప్తంగా ఏన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని అనేక మందికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు.అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు.ప్రజా సేవకుడు దండు శ్రీనివాసులు మరెన్నో పుట్టిన రోజు జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసాపురం నవీన్ కుమార్, దండు ప్రకాష్, కల్లుమడి సురేష్, బండి హరి, దాసరి నందు,నందివర్ధన్ రెడ్డి, శేషు,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 19న హైదరాబాదుకు భారీగా తరలిరండి..

## – విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపు...

కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రం యందు వికలాంగుల హక్కుల పోరాటం సమితి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జూన్ 19వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కు వికలాంగుల ఆత్మ బంధువు, వృద్ధులుకుపెద్దకొడుకు, వితంతువులకుతోబుట్టు శ్రీ మందకృష్ణ అన్న కు రెండుతెలుగు రాష్ట్రాలు వికలాంగులు ను కలిపి పెద్దాయనకు సన్మాన సభ హైదరాబాదులో నిర్వహించడం జరుగుతున్నది, కావున తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దివ్యాంగ సోదరులు సన్మాన సభకు వి హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘుల నాయకులు కార్యకర్తలు సభకు భారీగా జన సమీకరణతో తరలి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. అలాగే వికలాంగులకు పింఛన్ 6000 నుంచి 15000 వరకు ఇస్తున్నారంటే అది అందుకు నిదర్శనం ఒకే ఒక్కడు మందకృష్ణ మాదిగ పోరాటాల వలన ప్రభుత్వాలు గుర్తించి వికలాంగులకు పెన్షన్లు అందజేస్తున్నారని, దేశంలో రాష్ట్రంలో వికలాంగులను గుర్తించిన ఏ రాజకీయ పార్టీలు లేవని వికలాంగులను



గుర్తించి వారి హక్కుల కోసం పోరాటం చేసిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు. మన అన్న గారికి ఘనంగ సన్మాన సభ భారీగా ఏర్పాటు చేపట్టడం జరిగిందని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోఉన్న వికలాంగ సోదరులు సోదరీమణులు లక్షలాదిగ తరలి రావాలని వికలాంగులఐక్యతను చాటుకుందామని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పిలుపునిచ్చారు.పెద్దన్న పిలుపుని చ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్నతో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు చౌలసముద్రం శ్రీరాములు, సిద్ధప్ప, జగన్నాథ్, మారెప్ప, రెడ్డెప్ప, రామాంజినేయులు తదిరులు పాల్గొన్నారు.

# గురుస్వాములు శిష్యులకు ఆదర్శంగా నిలవాలి

## – ఏబిఏపీ రాష్ట్ర సభ్యులు బెల్లపు హరిప్రసాద్

కనేకల్లు, మేజర్ న్యూస్ : మాలవేసిన అయ్యప్ప భక్తులకు గురుస్వాములు అయ్యప్ప దీక్ష నియమాలను చరిత్రను చెబుతూ ఆదర్శంగా నిలవాలని అఖిల భారతీయ అయ్యప్ప ప్రచార సభ కమిటీ సభ్యులు బెల్లపు హరిప్రసాద్ అన్నారు. కళ్యాణ్ దుర్గం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అఖిలభారత అయ్యప్ప ప్రసార సభ గురుస్వాములు శిష్యుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం కళ్యాణదుర్గం గురుస్వామి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బెల్లపు హరిప్రసాద్ బాల ఆంజనేయులు శేఖర్ విచ్చేశారు. ముందుగా శ్రీ అయ్యప్ప స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి. రాయదుర్గం నుండి వచ్చిన చిన్నారులతో భరతనాట్యం సంస్కృత కార్యక్రమాలతో మొదలుపెట్టారు. అనంతరం అఖిల భారతీయ అయ్యప్ప ప్రచార సభ ట్రస్ట్ నెంబరు బెల్లపు హరి ప్రసాద్ మాట్లాడుతూ ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి నమ్మిన భక్తులకు దేనికి తక్కువ ఉండదు అన్నారు. మాల వేసిన ప్రతి అయ్యప్ప భక్తులు తప్పనిసరిగా 41 రోజులు మండల దీక్ష పాటించిన తర్వాతే ఆ పదినిమిది మెట్లు ఎక్కడానికి అర్హత లభిస్తుందన్నారు. అయ్యప్ప స్వామి త్రేతాయుగము నందే జన్మించినట్లు పురాణాలు ఉన్నాయన్నారు పరశురాముడు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం గామించినట్లు పురాణాల్లో చెప్పబడి ఉంది పరశు రాముడు త్రేతయుగం నాటి చరిత్ర కలదు వివిధ అవతారాలతో



అయ్యప్ప స్వామి జననం కావించి దుష్ట సంహారం గావించారన్నారు. శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లిన భక్తులు అయ్యప్ప స్వామి జన్మించిన ప్రదేశాలు విద్య నేర్చుకున్న పాఠశాలలో నిదర్శనాలు. వాడిన ఆయుధాలు వస్త్రాలు ఇప్పటికి కూడా భక్తుల దర్శనార్థం ఉన్నాయని వాటిని తప్పనిసరిగా భక్తులు చూసి ధన్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నల్లమొగులు నుండి వచ్చిన గురుస్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆలయ అధ్యక్షులు రాజగోపాల్, ఆలయ గురు స్వామి, ఏబి ఏపి జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, తిప్పే స్వామి, కనేకల్లు చిక్కన్న, గురుస్వామి నాగప్ప, గురుస్వామి, ప్రకాష్, గురు స్వామి, ఆలయ అధ్యక్షులు నాగభూషణం, సోమశేఖర్ రెడ్డి, పూజారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మేధావుల సదస్సు

## – వికసిత్ భారతదేశపు అమృతకాలం
## – బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏపీ ఆర్ ప్యారడైజ్ లో నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనపై మేధావుల సదస్సు కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ డుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారం వచ్చి ఇప్పటికి 11 సంవత్సరాలు పూర్తయినాయని అన్నారు. వికసిత భారతదేశపు అమృతకాలం సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు. రైతు సంక్షేమమే-దేశ సంక్షేమం అని భావించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు.

రాష్ట్ర అధికార ప్రతినిధి కడప జిల్లా ఇన్చార్జ్ దిద్దికుంట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... రక్షణ రంగంలో ప్రపంచం మొత్తం నిద్రపోయే విధంగా మన దేశ రక్షణ వ్యవస్థ పటిష్టంగా తయారు చేయడం మనమం దరం చూసాం మనం పాకిస్థాన్ దాడితో అది తేటతెల్లమైపోయింది.అలాగే శాస్త్ర సాంకేతికరంగాల్లో భారతదేశ ముందందు వేయడం జరిగింది. ప్రపంచంలోనే నాలుగోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ముందుకు వెళుతుందని 2047 వికసిత్ భారత లక్ష్యంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మోడీ సుపరిపాలన




సాగుతుందని వారన్నారు . ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకాల రెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి వాసవి మహిళా మండలి సభ్యురాలు భూమా నాగ రాగిణి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగరాజు , శ్రీ వాణి విద్యాసంస్థల కరస్పాండెంట్ నీలకంఠ , ఎమ్మార్పీఎస్ పుల్లయ్య, వివిధ కుల సంఘాల పెద్దలు , తాడిపత్రి అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ జిల్లా చేనేత విభాగం జిల్లా కన్వీనర్ నారాయణస్వామి , జిల్లా గ్రంథాలయా కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ , బీజేవైఎం పృథ్వి నాథ్ రెడ్డి , బిజెపి పూర్వ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు , తాడిపత్రి పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్ రాజు రూరల్ అధ్యక్షులు శేషానంద్ రెడ్డి తదితర బిజెపి కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు పాల్గొన్నారు.